
4
సంస్కృతకౌమ
చతుర్థీ కక్ష్యా
(ప్రాచ్యపాఠశాలానామ్)

కోండి. ఉపాధ్యాయుని సహాయంతో చిత్రాన్ని గురించి మాట్లాడండి.
ఉన్న సంభాషణలను, గీతాలను ప్రతిరోజు అభ్యాసం చేయండి.
దుగా ఒక చిత్రం ఉంటుంది. ఆ చిత్రాన్ని చూడండి. దాని కింద ఉన్న ప్రశ్నలకు
ంచి చెప్పండి.
' అనే గడిలోని సూచనలు చదవండి. వాటి ప్రకారం చేయండి.
ముందు పాఠ్యాంశచిత్రాలను చూసి పాఠంలోని విషయాన్ని ఊహించండి. చిత్రాల
ణలు చెప్పండి.
బిగ్గరగా చదవండి. మీ ఉపాధ్యాయుడు చదివేటప్పుడు జాగ్రత్తగా వినండి. మీకు
దవలేకపోయిన పదాలను మీ ఉపాధ్యాయుడు ఎలా పలుకుతున్నాడో జాగ్రత్తగా
ా అలా చదవడానికి ప్రయత్నించండి.
పాఠం చెప్పేటప్పుడు జాగ్రత్తగా వినండి, మీకు తెలియని పదాల గురించి, విషయం
ా అడిగి తెలుసుకోండి.
న 'ఏతాని కుర్వంతు' లోని అభ్యాసాలను మీ ఉపాధ్యాయుని అడిగి తెలుసుకోండి.
ంతంగా రాయాలి.
ప్రశ్నలకు జవాబులను గైడ్లలో గాని, ఇతరుల నోటుపుస్తకాలలో గాని చూసి
దుకంటే దాని వల్ల మీకు సొంతంగా రాయడం రాకుండా పోతుంది.
వ్యాకరణాంశాలు మీకు అర్థంకావడానికి మొదట ఉదాహరణలు ఇచ్చారు. వాటి
ేసుకొని చేయండి.
ాత్మకవ్యక్తీకరణమ్, పరియోజనాకార్యమ్, ప్రశంసలకు సంబంధించిన అభ్యాసాల
ఉపాధ్యాయుడు చర్చ నిర్వహిస్తాడు. మీరు ఆ చర్చలో పాల్గొనండి. తెలియని
తెలుసుకోండి. మీరే స్వంతంగా అభ్యాసాలను రాయండి. అవసరమైతే మీ తోటి
ండి.
లను తరగతిగదిలో చదివి వినిపించండి. చేసిన ప్రాజెక్టుపనులను ప్రదర్శించండి.
ఇచ్చిన సూచనల ప్రకారం సరిచేసుకోండి. సరిచేసుకున్న తర్వాతనే నోటు పుస్తకాలలో

యమూల్యాంకనమ్' అనే పట్టిక ఉంది, ఈ పట్టికలోని ఒక్కొక్క వాక్యాన్ని చదవండి.
ేయలేకపోతే **కాదని** గుర్తించండి. మీరు చేయలేని వాటి గురించి మీ ఉపాధ్యాయుని
ం చేయండి.
-నందంతు' పేరుతో మీకోసం కథలు ఇచ్చారు. వీటిని మీరే సొంతంగా
ంచండి.
సాధించాల్సిన సామర్థ్యాలు" ఉన్న పేజీని చదవండి. దీనిలో ఉన్న

# మమ పరిచయః

మమ నామ : ..............................

మమ జనన్యాః నామ : ..............................

మమ జనకస్య నామ : ..............................

మమ కుటుంబజనాః : ..............................

మమ పాఠశాలాయాః నామ : ..............................

మమ కక్ష్యా : ..............................

మమ గ్రామస్య / నగరస్య నామ : ..............................

పఠితానాం కథాపుస్తకానాం నామాని : ..............................

..............................

..............................

..............................

మమ ఇష్టకథా : ..............................

మమ స్నేహితానాం నామాని : ..............................

..............................

అహం సమ్యక్ పఠిత్వా ..............................

# సంస్కృతకౌముదీ - 4

## చతుర్థీ కక్ష్యా

**(ప్రాచ్యపాఠశాలానామ్)**


**సంపాదకగణః**

**ఆచార్య విరివెంటి మురళీధరశర్మా**
శిక్షావిభాగః,
రాష్ట్రియసంస్కృతవిద్యాపీఠమ్,
(మానితవిశ్వవిద్యాలయః), తిరుపతిః.

**డా. దోర్బల ప్రభాకరశర్మా**
విశ్రాంతప్రాచార్యః,
శ్రీవాగ్దేవి జోగమ్మ వేద సంస్కృతకళాశాలా,
కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా.

**విద్వాన్ తిగుళ్ళ శ్రీహరిశర్మా**
విశ్రాంతప్రాచార్యః,
శ్రీ రాజరాజేశ్వరసంస్కృతకళాశాలా,
వేములవాడా, కరీంనగర్ జిల్లా.

**సంయోజికా**

**శ్రీమతీ కె.ఆర్.టి.ఎల్. జ్యోతిర్మయీ**
ఉపన్యాసికా, రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

**విషయనిపుణౌ**

**ఆచార్య రమాకాంత్ అగ్నిహోత్రీ**
విశ్రాంతాచార్యః,
దిల్లీ విశ్వవిద్యాలయః, న్యూదిల్లీ.

**శ్రీ సువర్ణ వినాయకః**
సంయోజకః, విద్యాప్రణాళికాపాఠ్యపుస్తకవిభాగః,
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా, ఆంధ్రప్రదేశః, హైదరాబాద్.

**పాఠ్యపుస్తకవికాసముద్రాపకసమితిః**

**శ్రీ ఎ. సత్యనారాయణరెడ్డి**
సంచాలకః
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

**డా॥ నన్నూరు ఉపేందర్‌రెడ్డి**
ఆచార్యః, విద్యాప్రణాళికాపాఠ్యపుస్తకవిభాగః
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకరః**
సంచాలకః
ప్రభుత్వపాఠ్యపుస్తకముద్రణాలయః
హైదరాబాద్.



సత్యమేవ జయతే
విద్యా దదాతి వినయమ్

**తెలంగాణప్రభుత్వప్రకాశనమ్**
**హైదరాబాదు**

ధర్మో రక్షతి రక్షితః
కృషితో నాస్తి దుర్భిక్షమ్





తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్

© Government of Telangana, Hyderabad

*First Published 2013*
*New Impressions 2014, 2015*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్**

*Printed in India*
at the Telangana Govt. Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

— o —

# ముందుమాట

సంస్కృతం మన సాంస్కృతికభాష, మన ప్రాచీన ఋషుల అపారజ్ఞానసంపద, జీవనానుభవము, శ్రుతులు, స్మృతులు, పురాణాలు, ఉపనిషత్తులు, కావ్యాలు మొదలైన రూపాలతో సంస్కృతభాషలో నిక్షిప్తమై, సురక్షితమై ఉన్నాయి. సనాతనమైన మన సంస్కృతిని భావితరాలకు అందించటానికి సంస్కృతభాషాధ్యయనం చాలా అవసరం.

పటిష్ఠమైన భావసంపద, పదసంపద కలిగిన ఈ సంస్కృతభాషా ప్రభావంతోనే భారతీయభాషలన్నీ పరిఢవిల్లుతున్నాయి. తెలుగుభాషపై సంస్కృతభాషాప్రభావం ఎంతో ఉంది. తెలుగు భాషను చక్కగా పలకడానికి, తెలుగులో పరిచయమౌతున్న భాషేతర శాస్త్రాంశాలను అవగాహనచేసుకోవడానికి, భాషలో సౌష్ఠవసంపాదనకు విద్యార్థిదశలో సంస్కృతభాషను నేర్చుకోవడం ఎంతో అవసరం.

సంస్కృతం కేవలం ఒక ప్రాచీనభాష అనే భావన విడనాడవలసి ఉంది. ఎందుకంటే సంస్కృతభాష మిగిలిన భారతీయభాషల వలె, బహుభాషిత్వంలో విడదీయరాని భాగంగా ఉంది. ఈ విధంగా బహుభాషా తరగతిగదిలో ఇతర భాషలను పొందడానికి సంస్కృతం, సంస్కృతాన్ని పొందడానికి ఇతర భాషల సహకారం తోడ్పడుతుంది.

మూడవ తరగతినుండి విద్యార్థులు మాతృభాషలో వివిధ రూపాల్లో ఉన్న పాఠ్యాంశాలను చదవడం, అర్థం చేసుకొని పదజాలాన్ని, వాక్యనిర్మాణాలను వినియోగించుకోవడం జరుగుతుంది. అంతేగాక పిల్లలు తమ మాతృభాషతో పాటు మరికొన్ని భాషలను సైతం పరిసరాలనుండి గ్రహించి, ఉపయోగించుకోగల సామర్థ్యం గలవారు కనుకనే సంస్కృతాన్ని ప్రాచ్యపాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో మూడవ తరగతినుండి అందిస్తున్నాము.

RTE 2009 అమలులోకి వచ్చిన కారణంగా పాఠ్యపుస్తకాలను పునస్సమీక్షించి మార్చడం జరిగింది. అందుకై RTE 2009 ఆధారంగా రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థ రాజ్యవిద్యాప్రణాళికాపత్రాన్ని తయారుచేసింది. దాని ప్రకారమే “భాష–భాషాబోధన” అనే ఆధారపత్రం రూపొందింది. వీటికి సంబంధించిన మౌలికసూత్రాల ఆధారంగా తరగతివారీ విద్యాప్రమాణాలు రూపొందించబడ్డాయి.

భాషాసామర్థ్యాలైన వినడం, అర్థంచేసుకోవడం, సందర్భోచితంగా మాట్లాడడం, చదివి అర్థంచేసుకొన్న వాటిని వ్యక్తపరచడం, సొంతంగా రాయడం, పదజాలంమీద పట్టు ఏర్పరచుకోవడం, భాషను తెలుసుకోవడం మొదలైన సామర్థ్యాలు సాధించేలాగ నూతనపాఠ్యపుస్తకం రూపొందింది. ఇందుకోసం నిజజీవితంలోని భాషాప్రక్రియలు అంటే గీతం, కథ, సంభాషణ, నిబంధం, సుభాషితం, శ్లోకం పాఠ్యాంశాలుగా రూపొందాయి.

మాతృభాషను బోధించే ప్రక్రియతో పోల్చినప్పుడు, సంస్కృతాన్ని బోధించడంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ఉపాధ్యాయులు సంస్కృతాన్ని తప్పనిసరిగా పిల్లలచేత మాట్లాడించాలి, వాళ్ళందరూ అభ్యసనంలో పాల్గొనేలా చూడాలి. వారికి అవసరమైన సహాయం ఎప్పటికప్పుడు అందించాలి. విద్యాలయ ప్రాంగణంలో, తరగతిగదిలో వీలైనంత మేరకు సంస్కృతాన్ని వాళ్ళ మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేలా, స్వేచ్ఛగా మాట్లాడేలా సంస్కృతభాషావాతావరణాన్ని కల్పించాలి. అందుకు కావలసిన, సరళమైన మౌఖికసంభాషణ పాఠాలు, గీతాలు మొదలైనవి ఈ పుస్తకంలో ఉన్నాయి.

RTE 2009 ప్రకారం నిరంతరమూల్యాంకనం కోసం పాఠ్యపుస్తకాన్ని నాలుగు భాగాలుగా విభజించారు. ఆయా భాగాలలో సూచించిన పాఠాలు సంబంధించిన మాసాల్లో పూర్తయ్యేటట్లు చూడాలి. సంస్కృతభాష పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందడానికి ఈ పుస్తకం తోడ్పడుతుందని భావిస్తున్నాం.

ఈ పుస్తక రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, విషయనిపుణులు, చిత్రకారులు, కార్యసంయోజకులు, డి.టి.పి., లేఅవుట్ చేసినవారికి, పాఠ్యప్రణాళికా సభ్యులకు అభినందనలు, పాఠ్యపుస్తక రూపకల్పనలో సహకారాన్నందించిన ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రమాకాంత్ అగ్నిహోత్రిగారికి, సంపాదకమండలి సభ్యులకు కథాగీతాది వివిధాంశాలను వారి ప్రకాశిత గ్రంథాల నుండి తీసుకొని ఈ పాఠ్యపుస్తకంలో ప్రచురించడానికి అనుమతించిన సంస్కృతభారతి వారికి విశేషమైన కృతజ్ఞతలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన సామర్థ్యాలను, పాటవాన్ని పెంపొందిస్తుందని ఆశిస్తున్నాం.

తేది : 10.10.2012

స్థలం : హైదరాబాద్.

సంచాలకులు

రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థ, హైదరాబాద్.



తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్

# వందే మాతరమ్

- బంకించంద్ర ఛటర్జీ

వందే మాతరం, వందే మాతరమ్
సుజలాం సుఫలాం మలయజశీతలామ్
సస్యశ్యామలాం మాతరం వందే మాతరమ్
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీమ్
ఫుల్లకుసుమితద్రుమదలశోభినీమ్
సుహాసినీం సుమధురభాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం వందే మాతరమ్.

# పఠత సంస్కృతమ్

- శ్రీ మంజునాథ శర్మ

పఠత సంస్కృతం, వదత సంస్కృతమ్
లసతు సంస్కృతం చిరం గృహే గృహే చ పునరపి ॥ పఠత ॥

జ్ఞానవైభవం వేదవాఙ్మయమ్
లసతి భవభయాపహారి యత్ర మునిభిరార్జితమ్
కీర్తిరార్జితా యస్య ప్రణయనాత్
వ్యాస–భాస–కాలిదాస– బాణముఖ్యకవిభిః ॥ పఠత ॥

స్థానమూర్జితం యస్య మన్యతే
వాగ్విచిన్తకా హి వాక్షు యస్య వీక్ష్య మధురతామ్
యద్వినా జనా నైవ జానతే
భారతీయసంస్కృతిం సనాతనాభిధాం వరామ్ ॥ పఠత ॥

జయతు సంస్కృతం సంస్కృతిస్తథా
సంస్కృతస్య సంస్కృతేశ్చ ప్రణయనాచ్చ మనుకులమ్
జయతు సంస్కృతం, జయతు మనుకులమ్
జయతు జయతు సంస్కృతం, జయతు జయతు మనుకులమ్ ॥ పఠత ॥

# రాష్ట్రియగీతమ్

- రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయ హే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధు గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కల వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగలదాయక జయహే
భారత భాగ్య విధాతా !
జయ హే! జయ హే ! జయ హే !
జయ జయ జయ జయ హే !

# ప్రతిజ్ఞా

- పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశః మమ మాతృభూమిః. భారతీయాః సర్వే మమ సహోదరాః.

అహం మమ దేశం ప్రీణామి. సుసంపన్నా, బహువిధా భారతీయసాంస్కృతికసంపత్ మమ గర్వకారణమ్. తస్యాః యోగ్యజనో భవితుం సర్వదా అహం పరిశ్రమం కరోమి.

మమ మాతాపితరౌ, ఉపాధ్యాయాన్, జ్యేష్ఠాన్ సర్వాన్ చ పూజయామి. సర్వైః సహ సగౌరవం వ్యవహరామి.

మమ దేశస్య విషయే, ప్రజానాం చ విషయే సేవానిరతిం భజామి. జంతూనాం విషయే దయాలుః భవామి ఇతి చ ప్రతిజ్ఞాం కరోమి.

సర్వేషాం శ్రేయోభివృద్ధయః ఏవ మమ ఆనందస్య కారణమ్.

# ఉపాధ్యాయులకు సూచనలు

* పాఠ్యపుస్తకంలో పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాల జాబితా ఉంది. వాటిని పిల్లలు సాధించేలా చూడాలి.
* ప్రధానంగా మొదటిభాగంలోని మౌఖికసంభాషణలు (సంసిద్ధతా పాఠాలు) తరచుగా చేయించాలి. పిల్లలు తరగతిగదిలో సంస్కృతంలో మాట్లాడేలా ప్రోత్సహించాలి.
* పాఠం బోధించడం అంటే పాఠ్యాంశాన్ని బోధించడంతోపాటు, పాఠంలోని అభ్యాసాలు చేయించడం, సామర్థ్యాలను సాధించేలా చూడడం. ఇందుకోసం ప్రతిపాఠంలోను అభ్యాసాలు ఉన్నాయి. వీటిని విధిగా చేయించాలి.
* ప్రతి పాఠానికీ ముందు ఉన్ముఖీకరణచిత్రం / సన్నివేశచిత్రం ఉంటుంది. దీనిగురించి పిల్లలచేత మాట్లాడించాలి. ఇందుకోసం ఇచ్చిన ప్రశ్నలతోపాటు ఆలోచింపజేసే అదనపు ప్రశ్నలు కూడా అడగాలి. తద్వారా పాఠంవైపు పిల్లలను ఉన్ముఖీకరణ చేయాలి. ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి.
* వ్యక్తిగతంగా, ధారాళంగా పాఠాన్ని చదివేలా అభ్యాసం చేయించాలి. సరైన ఉచ్చారణతో ఉపాధ్యాయులు చదివి వినిపించాలి.
* శ్లోకాలు, గీతాల వంటి పాఠాలను పాఠాన్ని చెప్పడానికి ముందే ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లలచేత పలికించాలి. పాడించాలి.
* సంభాషణరూపంలోని పాఠాలను పిల్లలు జట్లలో కూర్చొని చదివి నాటకీకరణ చేసేలా చూడాలి.
* పాఠాల స్వభావాన్ని బట్టి వివిధ బోధనాభ్యసన వ్యూహాలను రూపొందించుకొని, వాటిని అమలుపరచాలి.
* వ్యాకరణాంశాలను ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించాలి. సూత్రాలను పిల్లలు తమంతట తామే గ్రహించేలా చూడాలి.
* సంస్కృతభాషాబోధనకై కేటాయించిన సమయంలో మొదటిభాగం పాఠ్యబోధనకు లేదా అభ్యాసాలను గురించి వివరించడానికి ఉపయోగించాలి. మిగతా సమయం పిల్లలు వ్యక్తిగత కృత్యాలలో లేదా సామూహిక కృత్యాలలో పాల్గొంటూ అభ్యాసాలను చేసేలా చూడాలి. ఇదే సమయంలో పూర్తిగా వెనుకబడిన పిల్లలకు ఉపాధ్యాయులే దగ్గరుండి ప్రత్యామ్నాయబోధనద్వారా అవసరమైన సహాయం అందించాలి.
* ఒక పాఠానికి ఉద్దేశించిన సామర్థ్యాలను కనీసం 80% మంది పిల్లలు సాధించిన తర్వాతే మరోపాఠం బోధించాలి. ఇందుకోసం మాసంలోని కాలాంశాలను విభజించుకొని ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
* సాధించాల్సిన సామర్థ్యాలకు అనుగుణంగా కృత్యాలను వ్యక్తిగతంగా లేదా జట్టుపరంగా నిర్వహించాలి.
  **శృణ్వంతు – విచింత్య వదంతు** లోని అభ్యాసాలను పూర్తితరగతికృత్యంగా నిర్వహించాలి.
  **పఠంతు – అవగచ్ఛంతు – వ్యక్తీకుర్వంతు** లోని అభ్యాసాలను వ్యక్తిగతంగా లేదా జట్టుకృత్యంగా నిర్వహించాలి.
  **పదజాలాభివృద్ధిః – భాషాక్రీడాః** లోని అభ్యాసాలను జట్టుపరంగా నిర్వహించాలి. తరువాత వ్యక్తిగతంగా రాసేలా చూడాలి.
  **స్వీయరచనా, సృజనాత్మకవ్యక్తీకరణం, పరియోజనాకార్యం, ప్రశంస**లోని అంశాల గురించి రాయడానికి పూర్తి తరగతిలో సూచనలు ఇవ్వాలి. చేయించాలి. పిల్లలు రాసిన తరువాత చర్చద్వారా సరిదిద్దాలి ఆ తరువాత సొంతంగా నోటు పుస్తకంలో రాయమనాలి.
* స్వీయమూల్యాంకనంలోని అంశాలను పిల్లలే స్వయంగా గుర్తించేలా చూడాలి.
* పాఠాన్ని బోధించేటప్పుడు కింది సోపానాలను పాటించాలి,
  I. ఉపోద్ఘాతం – పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికాప్రకటన, నేపథ్యం.
  II. పాఠ్యాంశబోధన/సామర్థ్యాలపై అవగాహన – చిత్రాల గురించి మాట్లాడించడం, ఉపాధ్యాయుని ఆదర్శపఠనం, పిల్లలతో బాహ్యపఠనం, పిల్లలతో అర్థసంగ్రహణం, పాఠ్యాంశవిషయంపై చర్చ, అవగాహన.

**III.** అవగాహన, పరిశీలన – ఆ రోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను పరిశీలించడం.

**IV.** ఇంటిపని – (ప్రాజెక్టుపనులు, ప్రశంస ఆ రోజు బోధించిన అంశాలపై ఇంటిపని)

* ప్రతిపాఠాన్ని ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల సాధనకు ప్రణాళికను రూపొందించుకోవాలి. సంస్కృతంలో పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1. పాఠం పేరు –
2. పాఠం బోధించడానికి అవసరమైన కాలాంశాలు –
3. సాధించాల్సిన సామర్థ్యాలు –
4. కాలాంశముల వారీగా విభజన –

| కాలాంశ సంఖ్య | బోధనాంశం | బోధించేవ్యూహం | సామగ్రి/ వనరులు | పిల్లలకు కల్పించాల్సిన అభ్యాసాలు, ఇంటిపని. |
|---|---|---|---|---|
| | | | | |

5. పాఠ్యబోధనకు అవసరమైన అదనపు సమాచారసేకరణ. (ఉపాధ్యాయుని తయారీ)
6. పాఠం బోధించిన అనంతరం ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు. (అనుభవాలు, అనుభూతులు)

* పిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ గైడ్లు, స్టడీమెటీరియల్ వంటి వాటిలో చూసి రాయకూడదు. సొంతంగా రాయాలి. ఇలా రాసిన వాటిని ఉపాధ్యాయుడు సరిదిద్దాలి.
* నిరంతరసమగ్రమూల్యాంకనంలో భాగంగా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు సామర్థ్యాలవారీగా నమోదుచేయాలి.
* నిరంతరసమగ్రమూల్యాంకనంలో భాగంగా జులై, ఆగష్టు, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్య పరిశీలన(10మా), రాసిన అంశాలు(10మా), ప్రాజెక్టుపనులు (10మా), లఘుపరీక్ష (20మా) ద్వారా పిల్లల ప్రగతిని అంచనావేసి నమోదు చేయవలసి ఉంటుంది.
* సెప్టెంబర్/అక్టోబర్, డిసెంబర్/జనవరి, ఏప్రిల్ మాసాల్లో నిర్వహించే సంగ్రహణాత్మకమూల్యాకనం కోసం ఉపాధ్యాయులే సామర్థ్యాల ఆధారంగా 40 మార్కులకు ప్రశ్నపత్రాలు తయారుచేసుకొని పరీక్షించాలి. 10మార్కులకు మౌఖికపరీక్ష నిర్వహించాలి.
* శ్లోకాలను పిల్లల చేత కంఠస్థం చేయించాలి.
* ఏ పాఠాన్ని / అంశాన్ని బోధిస్తున్నా నైతిక, మానవీయ మూల్యాలు, సంస్కృతి, జాతీయత, సమానత్వం, శాస్త్రీయదృక్పథం, పర్యావరణం, ప్రత్యేకావసరాలుగల పిల్లల పట్ల సహానుభూతి, కళలు, తదితరాంశాల గురించి సందర్భానుసారంగా చర్చింపజేయాలి. పిల్లలకు చెప్పాలి. వారిలో పరివర్తనకోసం ప్రయత్నించాలి.
* నిత్యజీవితంలో వినియోగించే అనేకవస్తువులు, వృత్తులు, హోదాలు, అధికారులు, అవసరాలు, మొదలైన అంశాలకు సంబంధించిన పదాలను సంస్కృతంలో సందర్భానుసారంగా పిల్లలకు బోధించాలి. ఆయా పదాలు – సంబంధిత వస్తువులు, చిత్రాలతో పాఠశాల ఉత్సవకార్యక్రమాల్లో పిల్లలచే ఒక సంస్కృతభాషా ప్రదర్శనశాల ఏర్పాటుచేయించాలి. సంస్కృతశ్లోకాలు వాటి భావాలు వివరించడం, వచనభాగాలను భావస్ఫోరకంగా చదవడం, ఇచ్చిన సూచనల మేరకు ప్రతిస్పందించడం – మొదలైన అంశాల్లో పోటీలు నిర్వహించి, పిల్లల్లో సంస్కృతభాషాభిరుచి కలిగేలా ప్రోత్సహించాలి.
* తరగతిగది, పాఠశాల ఆవరణ మొదలైన వాటిల్లో సరళమైన సంస్కృతసూక్తులను, హితోక్తులను రాసి ప్రదర్శించాలి.
* తరగతిగదిలోనేకాక బాహ్యావాతావరణంలోనూ పిల్లలు చిన్న చిన్న పదాలతో సంస్కృతభాషలో మాట్లాడే విధంగా ప్రోత్సహించాలి.



తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్

# పాఠ్యపుస్తకరూపకర్తారః

**శ్రీమతీ కె.ఆర్.టి.ఎల్. జ్యోతిర్మయీ**
ఉపన్యాసికా, రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

**శ్రీ కొంపల్లి శివకుమారః**
సహాధ్యాపకః,
జి.ప.ఉ.పాఠశాలా, పర్లపల్లి, కరీంనగర్ జిల్లా.

**శ్రీమతీ పి. మాధవీ**
సహాధ్యాపికా,
బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్.

**శ్రీ భువనగిరి వేంకట లక్ష్మీనారాయణః**
రీసర్చ్ ఆఫీసర్,
శ్రీ వేంకటేశ్వరవేదవిశ్వవిద్యాలయః, తిరుపతి,
చిత్తూరు జిల్లా.

**శ్రీ తుర్లపాటి శివరామకృష్ణః**
సంస్కృతాధ్యాపకః,
ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం, హైదరాబాద్.

**శ్రీ కె. రంగరాజః**
సహాధ్యాపకః,
జి.ప.ఉ.పాఠశాల, రంగాపూర్, రంగారెడ్డి జిల్లా.

**డా॥ వి. సుబ్రహ్మణ్యమ్**
ఉపసంచాలకః,
సంస్కృతఅకాడమీ,
హైదరాబాద్.

**డా॥ మరుధూరి నరసింహాచార్యః**
సంస్కృత సహాధ్యాపకః
గాంధీజీనగరపాలకసంస్థా ఉన్నతపాఠశాలా,
విజయవాడా, కృష్ణాజిల్లా.

**డా॥ జె.కె. చంద్రశేఖరః**
సంస్కృతోపన్యాసకః,
శ్రీ మాజేటి గురవయ్య జూనియర్ కళాశాలా,
గుంటూరు జిల్లా.

**శ్రీ మహీధర నాగేశ్వరరావు**
టి.జి.టి. సంస్కృతమ్,
శ్రీ సత్యసాయి విద్యావిహార్, విశాఖపట్నం.

## చిత్రకారాః

| | |
|---|---|
| **కె. బాబు** | ప్రధానాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, వజ్జపల్లి, నిజామాబాద్ జిల్లా. |
| **సి.వెంకటరమణ** | ప్రాథమికపాఠశాలా, వీరానాయక్ తండా, నల్గొండ జిల్లా. |
| **టి.వి.మోహన్‌రాజ్** | చిత్రలేఖనాధ్యాపకః, సాంఘికసంక్షేమగురుకులపాఠశాలా, వెలిగొండ, ప్రకాశం జిల్లా. |
| **వి. వెంకటేశ్వర్లు** | అధ్యాపకః, ప్రాథమికపాఠశాలా, సోమవరం, నల్గొండ జిల్లా. |
| **ఎ.గౌతమ్** | చిత్రలేఖకః, కురుపాం, విజయనగరం జిల్లా. |
| **కె.రాఘవాచారి** | చిత్రలేఖనాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, నకిరేకల్, నల్గొండ జిల్లా. |
| **కస్తూరి ప్రభాకర్** | చిత్రలేఖనాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, పిల్లలమర్రి, నల్గొండ జిల్లా. |
| **రామ్‌కిషన్** | చిత్రలేఖనాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, దుద్దెడ, మెదక్ జిల్లా. |
| **బీర శ్రీనివాస్** | ప్రాథమికాధ్యాపకః, మం.ప్రా.పాఠశాలా, వేలూరు, ఖమ్మం జిల్లా. |
| **అచ్చయ్య** | చిత్రలేఖనాధ్యాపకః, సాంఘికసంక్షేమగురుకులపాఠశాలా, కర్నూలు జిల్లా. |

**ఉట్టంకకః : ఆర్. మధుసూధనరావు** డి.టి.పి ఆపరేటర్

**డిజైనింగ్: కుర్రా సురేష్ బాబు** ఎం.ఎ., ఎంఫిల్(జర్నలిజం)., బిటెక్., హైదరాబాద్.

# విషయసూచీ


| భాగః | క్ర.సం. | పాఠస్య నామ | ప్రక్రియా | మాసః | పృష్ఠసంఖ్యా |
|---|---|---|---|---|---|
| ప్రథమభాగః | * | సంసిద్ధతాపాఠాః | | జూన్, జులై | 2-8 |
| | 1. | విమానయానం రచయామ | గీతమ్ | జులై | 9-16 |
| | 2. | మమ దినచర్యా | దినచర్యా | ఆగష్టు | 17-24 |
| | 3. | మానవసేవైవ మాధవసేవా | కథా | ఆగష్టు | 25-31 |
| | * | చతురః గణేశః | (కథా) | | 32 |
| ద్వితీయభాగః | 4. | పర్వతస్య చింతనమ్ | కాల్పనికకథా | సెప్టెంబర్ | 33-40 |
| | 5. | మూషకస్య చతురతా | సుభాషితశ్లోకాః | సెప్టెంబర్ | 41-48 |
| | 6. | ఏకాకీ చంద్రః | గీతమ్ | అక్టోబర్ | 49-57 |
| | * | న్యాయనిష్ఠః శ్రీరామః | (కథా) | | 58 |
| తృతీయభాగః | 7. | నివేదనమ్ | ఆత్మకథా | నవంబర్ | 59-66 |
| | 8. | ప్రజ్ఞాచక్షుః | కథా | నవంబర్ | 67-74 |
| | 9. | వేములవాడా క్షేత్రమ్ | యాత్రారచనా | డిసెంబర్ | 75-83 |
| | * | తృప్తః చాణక్యః | (కథా) | | 84 |
| చతుర్థభాగః | 10. | మాతులగృహమ్ | కథా | జనవరి | 85-90 |
| | 11. | మితవ్యయః | సంభాషణమ్ | ఫిబ్రవరి | 91-98 |
| | 12. | అవివేకస్య ఫలమ్ | కథా | ఫిబ్రవరి | 99-105 |
| | * | రాజా వేనః | (కథా) | | 106 |
| | | **పునశ్చరణమ్** | | మార్చి, ఏప్రిల్ | |
| అనుబంధః | | శబ్దాః | | | 107-109 |
| | | ధాతవః | | | 110-112 |
| | | సంస్కృతవర్ణాః | | | 113 |
| | | మాత్రాణాం లేఖనాభ్యాసః | | | 114 |
| | | పదకోశః | | | 115-117 |
| | | క్రియాపదకోశః | | | 118 |


'*' ఇత్యనేన చిహ్నేన చిహ్నితాః అంశాః మూల్యాంకనాయ న ఉపయోక్తవ్యాః.

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

**I. శృణ్వంతు - విచింత్య వదంతు.**

- సుభాషితశ్లోకాలు, గీతాలు, కథలు, సంభాషణలు మొదలైన వాటిని విని భావాన్ని మాతృభాషలో చెప్పగలగాలి.
- చిన్న చిన్న సంస్కృతసూచనలను విని, ప్రతిస్పందించగలగాలి. ఆచరించగలగాలి.
- సరళవాక్యాలను విని అర్థం చేసుకోవడం, వాటిని ప్రయోగించడం చేయగలగాలి.
- ఇతరుల స్వరంలోని భేదాలు, హెచ్చుతగ్గులు గుర్తించి, తదనుగుణంగా భావాన్ని గ్రహించాలి.
- సంస్కృతంలోని విశిష్టధ్వనులను (విసర్గ / ఋ-రేఫ / అనునాసిక - అనుస్వార / మహాప్రాణ / త్ర్య, క్ష్య, స్త్రీ మొదలైన సంయుక్తాక్షరాల ధ్వనులు) విని గుర్తించగలగాలి.
- అడిగిన ప్రశ్నలను అర్థంచేసుకొని మాతృభాషలో సమగ్రసమాధానాలు కూడా చెప్పగలగాలి.
- తమ సందేహాలను సూక్ష్మప్రశ్నల రూపంలో సంస్కృతంలో అడగగలగాలి.
- పాఠ్యాంశ చిత్రాల గురించి, పాత్రల స్వభావాల గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.

**II. పఠంతు అవగచ్ఛంతు - వ్యక్తీకుర్వంతు.**

- శ్లోకాలు, కథలు, సంభాషణలు ధారళంగా, దోషరహితంగా, భావస్ఫోరకంగా చదవగలగాలి.
- చదివిన అంశాలలోని భావాన్ని అర్థంచేసుకొని మాతృభాషలో చెప్పగలగాలి.
- చదివిన అంశంలోని తప్పొప్పులను గుర్తించగలగాలి.
- చదివిన అంశం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు రాయగలగాలి.

**III. స్వీయరచనా**

- తెలిసిన, చూసిన, విన్న అంశాలను గురించి సంస్కృతంలో ఐదు లేక ఆరు వాక్యాలు రాయగలగాలి.
- పాఠంయొక్క సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.
- పాత్రల స్వభావాల గురించి, సంఘటనల గురించి సొంతమాటల్లో రాయగలగాలి.
- 'తాను ఆ స్థానంలో ఉంటే' అన్న శీర్షికతో ఊహించి రాయగలగాలి.
- తన యొక్క స్వీయఅనుభవాలను సొంతమాటల్లో రాయగలగాలి.

**IV. పదజాలాభివృద్ధిః - భాషాక్రీడాః**

- సందర్భోచితంగా చదివిన, విన్న అంశాలకు చెందిన పదాల అర్థాలను గ్రహించగలగాలి.
- పదాలకు అర్థాలను, సమానార్థక పదాలను, నానార్థాలను గ్రహించి వాక్యరూపంలో రాయగలగాలి.
- విశేషణ, విశేష్యపదాల యొక్క లక్షణాలను గ్రహించి వాక్యంలో ప్రయోగించగలగాలి.
- నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువుల పేర్లను సంస్కృతంలో తెలుసుకొని రాయగలగాలి.

**V. సర్జనాత్మకవ్యక్తీకరణమ్**

- గీతాలను, శ్లోకాలను అభినయపూర్వకంగా, భావయుక్తంగా చెప్పగలగాలి. ఏకపాత్రాభినయం వంటివి చేయగలగాలి.
- సందర్భానుగుణంగా చిత్రాలను వేసి వాటిగురించి చెప్పగలగాలి, రాయగలగాలి.
- పాఠ్యాంశసారాన్ని మరోప్రక్రియలోకి (మాతృభాషలో) మార్చి రాయగలగాలి.
- స్వీయపరిచయం, సూక్తులు, లేఖ మొదలైనవి రాయగలగాలి.

**VI. ప్రశంసా**

- ఇతరభాషలపట్ల, వ్యక్తులపట్ల, సమాజంలోని ప్రతి ఒక్కరిపట్ల సద్భావనను పెంపొందించుకోగలగాలి. వారిని ప్రశంసించగలగాలి.

**VII. భాషాంశాః**

- కాలవాచక క్రియాపదాలను గుర్తించగలగడం - ప్రయోగించగలగడం.
- తస్య, కస్య, ఏతస్య మొదలైన పదాలను ప్రయోగించగలగాలి.
- 'కిం' శబ్దరూప ప్రయోగంద్వారా ప్రశ్నలను నిర్మించగలగాలి.
- విభక్తుల పరిజ్ఞానం మరియు ప్రయోగసామర్థ్యం పెంపొందాలి.
- సర్వనామ పదాలను మూడు లింగాలలో ఉపయోగించగలగాలి.
- కర్త, కర్మ, క్రియా పదాలను గుర్తించగలగాలి.







# ప్రార్థనా

జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిమ్ ।
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే ॥

శారదా శారదాంభోజవదనా వదనాంబుజే ।
సర్వదా సర్వదాస్మాకం సన్నిధిః సన్నిధిం క్రియాత్ ॥

గురురాదిరనాదిశ్చ గురుః పరమదైవతమ్।
గురోః పరతరం నాస్తి తస్మై శ్రీగురవే నమః ॥


దివ్యాం భవ్యాం సుబోధాం చ శుద్ధామ్ అర్థప్రదాయినీమ్।
జననీం బహుభాషాణాం వందే గీర్వాణభారతీమ్ ॥






ఛాత్రైః సంభాషణం కారయితవ్యమ్ :

ప్రకోష్ఠే కాని వస్తూని సంతి? ద్వారస్య పురతః కిమ్ అస్తి?
తస్య ప్రయోజనం కిమ్? బాలికా, తస్యాః జనకశ్చ కిం కురుత
బాలకః కిం కరోతి? వ్యజనం, దూరదర్శినీ కిమర్థం న ప్రచల


దండదీపః
యవనికా
చిత్రపటమ్
వాతాయనమ్
వస్తుధానీ
దూరదర్శినీ
ఆసందః
ఉత్పీఠికా

## సంసిద్ధతాపాఠాః

## సంభాషణాభ్యాసః - 1 (షష్ఠీవిభక్తిః)

శిక్షకః - రామః దశరథస్య పుత్రః. రామః కస్య పుత్రః?
ఛాత్రాః - రామః దశరథస్య పుత్రః.
శిక్షకః - లవః సీతాయాః పుత్రః. లవః కస్యాః పుత్రః?
ఛాత్రాః - లవః సీతాయాః పుత్రః.
శిక్షకః - భవాన్ కస్య పుత్రః?
మధుకరః - అహం విశ్వనాథస్య పుత్రః.
శిక్షకః - భవాన్ కస్యాః పుత్రః?
మధుకరః - అహం రమాయాః పుత్రః.
శిక్షకః - భవతీ కస్య పుత్రీ?
ధరణీ - అహం యుగంధరస్య పుత్రీ.
శిక్షకః - భవతీ కస్యాః పుత్రీ?
ధరణీ - అహం కల్యాణ్యాః పుత్రీ‘

## 1. గీతమ్

### భర భర జలధర



భర భర జలధర వర్ష హి సర సర
కుంభపరిమితం జలం రే
ఝుర ఝుర నిర్ఝర సర భర పురతః
కుంభపరిమితం జలం రే ॥ భర భర జలధర ॥

పత పత ధూం పత జలప్రపాత పత
దేహి పురస్సర పూరయ త్వర త్వర
కుంభపరిమితం జలం రే
కుంభపరిమితం జలం రే ॥ భర భర జలధర ॥

## సంభాషణాభ్యాసః - 2

రమేశః - నమస్తే. సుప్రభాతం. కుశలం వా?

కృష్ణః - ఆమ్. కుశలమ్. భవాన్ కుశలీ వా?

రమేశః - ఆమ్. ఏషః కః?

కృష్ణః - ఏషః మమ స్నేహితః. ఏతస్య నామ శ్రీశః.

శ్రీశః - నమస్తే. భవతః నామ కిమ్?

రమేశః - మమ నామ రమేశః. కృష్ణ! ఏషః మమ సహోదరః. ఏతస్య నామ ప్రకాశః.

కృష్ణః - మిత్ర! కిం తత్ పుస్తకమ్?

రమేశః - ఏతత్ కథాపుస్తకమ్.

శ్రీశః - రమేశవర్య! ఏతస్య లేఖకః కః?

రమేశః - ఏతస్య లేఖకః కృష్ణశర్మా. కృష్ణ! మమ విలంబః జాతః. అహం గచ్ఛామి. శ్రీశ! పునః మిలామః.

కృష్ణః, శ్రీశః - అస్తు. పునః మిలామః.

## 2. గీతమ్

## కందుకేన ఖేలనమ్



కందుకేన ఖేలనం
సర్వబాలరంజకమ్ ।
పాద-జాను-హస్త-నేత్ర
కౌశలస్య వర్ధనమ్ ॥

కృష్ణగోపదారకాః
నదీతటే పురా యథా ।
ఖేలనేన మిత్రతాం
లభామహే వయం తథా ॥

కేశవేన కాలియో
మర్దితస్తథాఽనయమ్ ।
కలహకాలియం వయమ్
మర్దయేమ క్రీడయా ॥

## సంభాషణాభ్యాసః - 3 (అస్తి - నాస్తి.)

శిక్షకః - అత్ర కృష్ణఫలకమ్ అస్తి. సంగణకం నాస్తి. లేఖనీ అస్తి. చషకః నాస్తి.

శిక్షకః - శివరామ! పాఠ్యపుస్తకమ్ అస్తి వా?

శివరామః - అస్తి మహోదయ.

శిక్షకః - లలితే! వర్ణలేఖనీ అస్తి వా?

లలితా - నాస్తి మహోదయ.

శిక్షకః - అత్ర కిం కిమ్ అస్తి? వదతు.

## 3. గీతమ్

## బాలశునక




బాలశునక! బాలశునక! కిం కరోషి రే?
బాలశునక కిం కరోషి? చోర ఆగతే
భౌ భౌ భౌ భషామి చోర ఆగతే
తస్య పాదం గృహ్ణామి చోర ఆగతే ॥



మార్జాల! మార్జాల! కిం కరోషి రే?
మూషకస్య దర్శనే కిం కరోషి రే?
తూష్ణీం స్థాస్యామి తస్య ఆగమనే
మూషకం ఖాదామి మ్యావ్ మ్యావ్ మ్యావ్ ॥



శుకరాజ! శుకరాజ! కిం కరోషి రే?
అతిథీనామ్ ఆగమనే కిం కరోషి రే?
హరే రామ హరే రామ ఇతి వదామి భోః!
స్వాగతం దాస్యామి తేషాం కృతే ॥



గజరాజ! గజరాజ! కిం కరోషి రే?
సింహశిశోరాగమనే కిం కరోషి రే?
ధావామి ధావామి శీఘ్రం ప్రభో
ధావిత్వా ఆత్మానం రక్షయామి భోః!

## సంభాషణాభ్యాసః - 4 (అత్ర, తత్ర, కుత్ర ఇత్యాది.)

ప్రవీణః - మోహన! పుస్తకమ్ అత్ర అస్తి. ద్వారం తత్ర అస్తి. ఉత్పీఠికా కుత్ర అస్తి?

మోహనః - ఉత్పీఠికా అత్ర అస్తి. వ్యజనం కుత్ర అస్తి?

ప్రవీణః - వ్యజనం తత్ర అస్తి. వృక్షః కుత్ర అస్తి?

మోహనః - వృక్షః తత్ర అస్తి. లేఖనీ కుత్ర అస్తి?

ప్రవీణః - లేఖనీ అత్ర అస్తి. బస్యానం కుత్ర అస్తి?

మోహనః - బస్యానమ్ అన్యత్ర అస్తి. వాయుః కుత్ర అస్తి?

ప్రవీణః - వాయుః సర్వత్ర అస్తి.

## సంభాషణాభ్యాసః - 5 (వాసరాః)

శిక్షకః - అద్య సోమవాసరః. శ్వః మంగలవాసరః.
హ్యః రవివాసరః. కదా సోమవాసరః ?

ఛాత్రాః - అద్య సోమవాసరః.

శిక్షకః - కదా మంగలవాసరః ?

ఛాత్రాః - శ్వః మంగలవాసరః.

శిక్షకః - కదా రవివాసరః ?

ఛాత్రాః - హ్యః రవివాసరః.


శిక్షకః - పరశ్వః బుధవాసరః. పరహ్యః శనివాసరః. కదా బుధవాసరః ?

ఛాత్రాః - పరశ్వః బుధవాసరః.

శిక్షకః - కదా శనివాసరః ?

ఛాత్రాః - పరహ్యః శనివాసరః.

# కథాం రచయేమ



- చిత్రం పశ్యంతు.
- చిత్రే స్థితాని చిత్రాణి కేషాం పాఠ్యాంశానాం సంబద్ధాని ఇతి జ్ఞాత్వా వదంతు.
- చిత్రమ్ ఆధారీకృత్య ఏకాం కథాం రచయంతు.
- కథారచనాయై ప్రత్యేకమపి ఛాత్రః ఏకైకం వాక్యం వదేత్. ఏకేన ఉక్తం వాక్యమ్ అన్యేన న వక్తవ్యమ్.

ప్రథమః భాగః

ప్రథమః పాఠః

# 1. విమానయానం రచయామ

**చిత్రం పశ్యంత, చింతయంత, వదంత.**



- చిత్రే కిం దృశ్యతే?
- చిత్రే బాలాః కిం కిం కుర్వంతి?
- ఆకాశాత్ కిం పతతి?



**ఛాత్రేభ్యః సూచనాః**

- పాఠం పఠంతు. కఠినపదానాం వాక్యానాం చ అధః రేఖాంకనం కుర్వంతు.
- కఠినపదానామ్ అర్థాన్ అధికృత్య మిత్రైః సాకం చర్చాం కుర్వంతు.
- పాఠ్యపుస్తకస్య అన్తే దత్తం పదకోశం దృష్ట్వా తేషామ్ అర్థాన్ అవగచ్ఛంతు.

## పాఠస్య చిత్రం పశ్యంతు. తత్ ఉద్దిశ్య వదంతు.




రాఘవ! మాధవ! సీతే! లలితే!
విమానయానం రచయామ ।
నీలే గగనే విపులే విమలే
వాయువిహారం కరవామ ।।
.. రాఘవ! మాధవ! సీతే! లలితే!

ఉన్నతవృక్షం తుంగం భవనం
క్రాంత్వాఽఽకాశం ఖలు యామ ।
కృత్వా హిమవంతం సోపానం
చందిరలోకం ప్రవిశామ ।।
.. రాఘవ! మాధవ! సీతే! లలితే!



శుక్రశ్చంద్రః సూర్యో గురురితి
గ్రహాన్ సర్వాన్ గణయామ ।
వివిధాః సుందరతారాశ్చిత్వా
మౌక్తికహారం రచయామ ॥

.. రాఘవ! మాధవ! సీతే! లలితే!



అంబుదమాలామ్ అంబరభూషామ్
ఆదాయైవ హి ప్రతియామ ।
దుఃఖిత–పీడిత–కృషకజనానాం
గణేషు హర్షం జనయామ ॥

.. రాఘవ! మాధవ! సీతే! లలితే!

డా. విశ్వాసః

## గీతభావం

రాఘవ! మాధవ! సీతా! లలితా! విమానాన్ని నిర్మిద్దాం. విశాలమైన నిర్మలమైన నీలాకాశంలో వాయువిహారం చేద్దాం.

ఎత్తైన వృక్షాలను, భవనాలను దాటి ఆకాశంలోకి వెళ్దాం. హిమాలయ పర్వతాన్ని మెట్లుగా చేసుకొని చంద్రలోకానికి వెళ్దాం.

శుక్రుడు, చంద్రుడు, సూర్యుడు, గురువు అన్ని గ్రహాలను లెక్కిద్దాం. రకరకాలుగా మెరిసే నక్షత్రాలను తీసుకొని ముత్యాలహారాన్ని కూర్చుదాం.

ఆకాశానికి అలంకారమైన మేఘమాలను తీసుకునే వెళ్దాం. దుఃఖంతోఉన్న, బాధతో ఉన్న రైతుల యొక్క సమూహాల్లో సంతోషాన్ని కలిగిద్దాం.



# ఏతాని కుర్వంతు

## I శృణ్వంతు-విచింత్య వదంతు



1. గీతం శృణ్వంతు. రాగయుక్తం గాయంతు.
2. విమానయానం భవాన్ కుత్ర దృష్టవాన్? తత్ కథం వర్తతే?
3. పాఠ్యాంశే కే కే విషయాః సంతి?
4. ఏషః పాఠ్యాంశః కాన్ ఉద్దిశ్య లిఖితః?

## II పఠంతు-అవగచ్ఛంతు-వ్యక్తీకుర్వంతు



**అ. గీతే 'మ' కారాంత పదాని చిత్వా రేఖాంకితాని కుర్వంతు.**

**ఆ. అధః దత్తానాం వాక్యానాం సమానార్థకవాక్యాని పాఠే అన్విష్య లిఖంతు.**

ఉదా: చంద్రలోకానికి వెళ్దాం

చందిరలోకం ప్రవిశామ.

1) విమానాన్ని తయారుచేద్దాం.

______________________

2) హిమాలయాన్ని మెట్లుగా చేసి

______________________

3) రైతులయొక్క సమూహాల్లో సంతోషాన్ని కలిగిద్దాం.

______________________

4) అన్ని గ్రహాలను లెక్క పెడదాం.

______________________

5) ముత్యాలహారాన్ని తయారుచేద్దాం.

______________________

6) వాయువిహారం చేద్దాం.

______________________

7) ఆకాశానికి అలంకారమైన మేఘమాలను తీసుకొద్దాం.

______________________

ఇ. **అధః దత్తేషు గీతచరణేషు పదాని ఇతస్తతః సంతి. గీతం పఠిత్వా క్రమశః లిఖంతు.**

భవనం తుంగం ఉన్నతవృక్షం
యామ ఖలు క్రాంత్వా ఽఽకాశం
హిమవంతం కృత్వా సోపానం
ప్రవిశామ చందిరలోకం

అంబరభూషామ్ అంబుదమాలామ్
ప్రతియామ హి ఆదాయైవ
కృషకజనానాం పీడిత-దుఃఖిత
హర్షం గణేషు జనయామ

ఈ. **పాఠం పఠిత్వా అధః దత్తానాం ప్రశ్నానాం సమాధానాని లిఖంతు.**

1) కుత్ర వాయువిహారం కరవామ?
2) కిం కిం క్రాంత్వా ఆకాశం యామ?
3) కామ్ ఆదాయైవ ప్రతియామ?
4) కేషాం గణేషు హర్షం జనయామ?
5) అంబరభూషా కా?

## III స్వీయరచనా



**అధః దత్తానాం ప్రశ్నానాం సమాధానాని స్వీయవాక్యైః లిఖంతు.**

1) ఆకాశే కే కే సన్తి? తే కథం వర్తంతే?
2) భవతః ఇష్టం యానం కిం? కిమర్థమ్?
3) విమానయానస్య, పక్షిణాం చ కః భేదః?
4) కృషకజనానాం దుఃఖం కిమర్థమ్?

## IV పదజాలాభివృద్ధిః - భాషాక్రీడాః



అ) **'వా యు వి హా ర మ్'** అస్మిన్ పదే స్థితాని అక్షరాణి ఉపయుజ్య నూతనపదాని లిఖంతు.

ఉదా: యువా .................... ....................

ఆ) **'వి మా న యా న మ్'** అస్మిన్ పదే స్థితాని అక్షరాణి ఉపయుజ్య నూతనపదాని లిఖంతు.

......................... .................... ....................

**ఇ. అధః దత్తేషు వాక్యేషు సమానార్థకపదాని చిత్వా లిఖంతు.**

1) i) ఉత్తమచ్ఛాత్రః గురూణాం హృదయేషు హర్షం జనయతి.

ii) ఉత్తమపుత్రః మాతుః పితుః చ హృదయే ఆనందం జనయతి.

iii) దేశభక్తః భరతమాతుః హృదయే సంతోషం జనయతి.

.................... .................. ...............

2) i) గగనే విమానాని సంచరంతి.

ii) ఆకాశే పక్షిణః విహరంతి.

iii) ఖే మేఘాః విలసంతి.

.................... .................. ...............

**ఈ. మంజూషాతః సమానార్థకపదాని స్వీకృత్య రిక్తస్థానాని పూరయంతు.**

| హిమాలయం | వారిదమాలాం | ఆకాశే | సమూహేషు |
|---|---|---|---|

1. నీలే ..........................వాయువిహారం కరవామ.

2. .......................... సోపానం కృత్వా చందిరలోకం ప్రవిశామ.

3. కృషక జనానాం .......................... హర్షం జనయామ.

4. అంబరభూషామ్ ..........................

**ఉ. అధః దత్తేషు పదేషు భిన్నం పదం చిత్వా లిఖంతు, కారణాని వదంతు.**

1. ఆకాశమ్, గగనమ్, జలమ్, అంబరమ్ (                    )

2. తారాః, నక్షత్రమ్, గ్రహాః, తారకః (                    )

3. జలధరః, జలదః, గగనమ్, వారిదః (                    )

4. నీరమ్, సుధా, జలమ్, పయః (                    )

## V సర్జనాత్మకవ్యక్తీకరణమ్



వినీలమ్ ఆకాశం, నక్షత్రాణి, చంద్రాదిగ్రహాన్ చ చిత్రయంతు. తత్ చిత్రమ్ అధికృత్య వదంతు.

## VI ప్రశంసా



ప్రాచీనకాలే అస్మాకం దేశే 'పుష్పకవిమానం' నామ ఏకం విమానయానమ్ ఆసీత్. తత్ అధికృత్య జానంతు. మిత్రాణి వదంతు.

## VII భాషాంశాః



**అ. అధః నిర్దిష్టపదాని పుంలింగే, స్త్రీలింగే, నపుంసకలింగే విభజంతు.**

(రాఘవః, గగనమ్, సీతా, తారా, విమానమ్, వృక్షః, భవనమ్, మాలా, చంద్రః, కృషకః, లలితా, సోపానమ్)

| పుంలింగః | స్త్రీలింగః | నపుంసకలింగః |
|---|---|---|
| ఉదా: రాఘవః | .............. | .............. |
| .............. | ............... | ............... |

**ఆ. ఏతాని వాక్యాని పఠంతు.**

| | | |
|---|---|---|
| 1. | కృషకః గ్రామం గచ్ఛతి. | కృషకాః గ్రామం గచ్ఛంతి |
| 2. | భక్తః దేవం నమతి. | భక్తాః దేవం నమంతి. |
| 3. | వృద్ధః జలం పిబతి. | వృద్ధాః జలం పిబంతి. |
| 4. | జనః దేవాలయం గచ్ఛతి. | జనాః దేవాలయం గచ్ఛంతి. |
| 5. | అర్చకః దేవం పూజయతి. | అర్చకాః దేవం పూజయంతి. |
| 6. | ధనికః ధనం వాంఛతి. | ధనికాః ధనం వాంఛంతి. |
| 7. | నిర్ధనః ఆనందేన జీవతి. | నిర్ధనాః ఆనందేన జీవంతి. |
| 8. | కలశః గృహే అస్తి. | కలశాః గృహే సంతి. |

**ఇ. ఉపరితనవాక్యేషు ఆగతాని నామవాచకపదాని ఉదాహరణానుసారం లిఖంతు.**

| ఏకవచనమ్ | బహువచనమ్ | ఏకవచనమ్ | బహువచనమ్ |
|---|---|---|---|
| కృషకః | కృషకాః | భక్తః | భక్తాః |
| వృద్ధః | ............. | జనః | ............. |
| అర్చకః | ............. | కలశః | ............. |
| ధనికః | ............. | నిర్ధనః | ............. |

ఈ) **ఉపరితనవాక్యేషు ఆగతాని క్రియాపదాని ఉదాహరణానుసారం లిఖంతు.**

| ఏకవచనమ్ | బహువచనమ్ | ఏకవచనమ్ | బహువచనమ్ |
|---|---|---|---|
| **ఉదా:** గచ్ఛతి | గచ్ఛంతి | నమతి | నమంతి |
| ............... | ............... | ............... | ............... |
| ............... | ............... | ............... | ............... |
| ............... | ............... | ............... | ............... |

ఉ) **మేలనం కుర్వంతు**

| | | |
|---|---|---|
| మేఘః | బిలం | కరోతి |
| మాతా | పాఠం | పశ్యతి |
| అధ్యాపకాః | జలం | దదాతి |
| మర్కటాః | పాకం | ప్రవిశతి |
| అధ్యాపికా | ఫలాని | ఖాదంతి |
| మూషకః | గృహకార్యం | పాఠయంతి |

**ఉదా:** 1. మాతా పాకం కరోతి.

2. ......................................................

3. ......................................................

4. ......................................................

5. ......................................................

6. ......................................................

## పరియోజనాకార్యమ్

కాగదైః విమానానాం, నౌకానాం, పుష్పాణాం చ వివిధాకారైః రచనాం కుర్వంతు. కక్ష్యాయాం ప్రదర్శయంతు.

## స్వీయమూల్యాంకనమ్


| | | ఆమ్ | న |
|---|---|---|---|
| 1. | గీతం సాభినయం గాతుం శక్నోమి. | .......... | .......... |
| 2. | గీతస్య సారాంశం స్వీయవాక్యైః వక్తుం శక్నోమి. | .......... | .......... |
| 3. | గీతస్య సారాంశం స్వీయవాక్యైః లేఖితుం శక్నోమి. | .......... | .......... |
| 4. | కాగదైః విమానానాం, నౌకానాం, పుష్పాణాం చ వివిధాకారైః రచనాం కర్తుం శక్నోమి. | .......... | .......... |

ప్రథమః భాగః

ద్వితీయః పాఠః

# ౨. మమ దినచర్యా

చిత్రం పశ్యంతు, చింతయంతు, వదంతు.



- ప్రథమచిత్రే కిం దృశ్యతే?
- ద్వితీయచిత్రే కిమ్ అస్తి?
- అనేన భవాన్ కిమ్ అవగతవాన్?




**ఛాత్రేభ్యః సూచనాః**

- పాఠం పఠంతు. కఠినపదానాం వాక్యానాం చ అధః రేఖాంకనం కుర్వంతు.
- కఠినపదానామ్ అర్థాన్ అధికృత్య మిత్రైః సాకం చర్చాం కుర్వంతు.
- పాఠ్యపుస్తకస్య అన్తే దత్తం పదకోశం దృష్ట్వా తేషామ్ అర్థాన్ అవగచ్ఛంతు.

## పాఠస్య చిత్రం పశ్యంతు. తత్ ఉద్దిశ్య వదంతు.

*(అరవిందః ఏకస్మిన్ దినే ప్రాతః ఆరభ్య రాత్రౌ శయనపర్యంతం కిం కిమ్ అకరోత్ ఇతి తస్య దినచర్యాపుస్తకే ఏవం లిఖితవాన్)*




అద్య సోమవాసరః. ప్రాతః పంచవాదనే నిద్రాతః అహమ్ ఉత్థితవాన్. దంతధావనం కృత్వా పాఠ్యపుస్తకాని స్వీకృత్య గృహకార్యం సర్వం కృతం వా న వా ఇతి పునః అపశ్యమ్. హ్యః శిక్షకః సంస్కృతశ్లోకాన్ అపాఠయత్. తాన్ శ్లోకాన్ అపఠమ్. సార్ధసప్తవాదనమ్ అభవత్. శీతజలేన స్నానం కృత్వా దేవం నమస్కృతవాన్. తదనంతరం మాత్రా దత్తమ్ ఉష్ణమ్ ఓదనం ఖాదిత్వా స్యూతం భుజే నిధాయ పాఠశాలాం ప్రస్థితవాన్ అహమ్. మార్గే హిరణ్మయీ, సురేశః చ మిలితవన్తౌ.

నవవాదనే విద్యాలయస్య ఆరంభః భవతి. పరన్తు వయం పాదోననవవాదనే ఏవ పాఠశాలాం గతవంతః.

ప్రార్థనాయామ్ అహమ్ ఏకం నీతిశ్లోకమ్ అపఠమ్. అనంతరం మధ్యాహ్నపర్యన్తం కక్ష్యాయాం సంస్కృతమ్ అపఠమ్. మధ్యాహ్నభోజనసమయే విద్యాలయస్య సమీపే ఏకః మర్కటః మహాన్తం కోలాహలమ్ అకరోత్. వయం సర్వే తం పశ్యన్తః కాలం యాపితవన్తః. మధ్యాహ్నే పునః కక్ష్యాః ఆరబ్ధాః. కక్ష్యాయాం శిక్షకః ఉత్తమాం దేశభక్తిపూర్ణాం కథామ్ ఉక్తవాన్. అనంతరం వయం ఖో ఖో క్రీడాం అక్రీడామ.



క్రీడామధ్యే మిత్రం విద్యానాథః అధః అపతత్. తథాపి సః ధైర్యేణ పునః అక్రీడత్.



సాయంకాలే పాదోన-చతుర్వాదనే ఘంటానాదః అభవత్. ధావిత్వా గృహం ప్రాప్య మాత్రా దత్తం స్వల్పాహారం ఖాదిత్వా 'మాతః ! మిత్రైః సహ క్రీడితుం గచ్ఛామి' ఇత్యవదమ్. సా 'త్వరయా ఆగచ్ఛతు' ఇతి అవదత్. సురేశేన సహ విద్యానాథస్య గృహమ్ అగచ్ఛమ్. తస్య పాదే వేదనా అస్తీతి సః అవదత్.



కించిత్కాలం తత్రైవ యాపయిత్వా గృహమాగత్య గృహపాఠం లిఖితవాన్. తదా పితా గృహమ్ ఆగతవాన్. రాత్రౌ అష్టవాదనే మాతా భోజనం దత్తవతీ. శుద్ధేన ఘృతేన శాకం యోజయిత్వా ఓదనమ్ అఖాదమ్. తతః చందమామా పుస్తకే కథాద్వయం పఠితవాన్. అనంతరం నిద్రాప్రకోష్ఠం గతవాన్.